క్లుప్తంగా

ఘనంగా నోముల భగత్ జన్మదిన వేడుకలు


మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా: నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం హాలియా పట్టణంలోని తన నివాసంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అదేవిధంగా మాజీ సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం

పెద్దవూర: సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పెద్దవూర మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సామాజిక కార్యకర్త తగరం శ్రీను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహబంధాలు పెంపొందుతాయి


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న గడ్డం పురుషోత్తంరెడ్డి

వేములపల్లి (మాడ్గులపల్లి): గ్రామీణ క్రీడలతో ఆయా గ్రామాల మధ్య స్నేహబంధాలు పెంపొందుతాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గడ్డం పురుషోత్తంరెడ్డి అన్నారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని జెడ్పీహైస్కూల్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగా యాదగిరి, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, నాయకులు గౌని నిరంజన్, గడ్డం శ్యామ్‌సుందర్‌రెడ్డి, కట్టా రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడికి సన్మానం


సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఫౌండేషన్ చైర్మన్

మిర్యాలగూడ టౌన్: పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎంపికైన జనయేత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డిని గురువారం ఆ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో స్థానికంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేయాలి


ఇంద్రారెడ్డి స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్: అమరుల స్ఫూర్తితో సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల గ్రామంలో నిర్వహించిన గొర్ల ఇంద్రారెడ్డి వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. అంతకుముందు ఇంద్రారెడ్డి స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మంగారెడ్డి, చౌగాని సతీరాములు, పాదూరి గోవర్ధన, నగేష్, దోవిందరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీను, సైదులు, పాల్గొన్నారు.

టెన్నికాయిట్ టోర్నమెంట్ ప్రారంభం

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో టెన్నికాయిట్ టోర్నమెంట్‌ను పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మా హాస్పిటల్ ఎండీ విజేందర్‌యాదవ్ క్రీడాకారులకు టీ షర్టులు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ముత్యాలు, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, కరుణాకర్, సోమయ్య, పీఈటీ శంభు, నిర్వాహకులు జిట్టా రాములు, దార సత్యనారాయణ, జంజిరాల వెంకన్న పాల్గొన్నారు.

సద్దుల సంబురం


అనుముల మండలంలోని పేరూర్‌లో..


నాగార్జునసాగర్: బతుకమ్మను తీసుకువస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ తదితరులు


మిర్యాలగూడ టౌన్: చైతన్యనగర్‌లోని శివాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కొండమల్లేపల్లి: అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పెద్దవూరలో బతుకమ్మలతో మహిళలు, యువతులు


హాలియా : బతుకమ్మ పేర్చుతున్న మాజీ ఎమ్మెల్యే భగత్, ఆయన తల్లి లక్ష్మి, భార్య భవాని


గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలోని రామాలయంలో..


హాలియా : మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బతుకమ్మ వేడుకలు


త్రిపురారం : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బతుకమ్మలతో అధికారులు


పెద్దవూర: కొత్తగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో..


పెద్దవూర: బట్టుగూడెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మిర్యాలగూడ టౌన్: ముత్తిరెడ్డికుంటలో బతుకమ్మలు పేర్చినవారికి బహుమతులు అందజేస్తున్న కౌన్సిలర్


అడవిదేవులపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


డిండి: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బతుకమ్మలతో మహిళలు


తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరిలో బతుకమ్మ ఆడుతున్న రెవెన్యూ సిబ్బంది


మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో..


గుర్రంపోడు ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు


త్రిపురారంలో బతుకమ్మలతో మహిళలు


మిర్యాలగూడ: సీతారాంపురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలోని పెద్ద బజారులో ..

ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలి

మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని వెంటనే అరికట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. గురువారం పట్టణంలో ప్రజాసంఘాల నాయలకుతో కలిసి సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిర్యాలగూడ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో అనుమతులు లేకుండా ల్యాబ్‌లు నడుస్తున్నాయన్నారు. కనీసం ఫార్మాసిస్ట్ లేకుండా ఆస్పత్రికి అనుబంధంగా మెడికల్ షాపు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు, వజ్రగిరి అంజయ్య, ఫరూఖ్ తదితరులున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఊరెళ్తున్నారా.. జాగ్రత్త!

- దసరా పండుగ నేపథ్యంలో చోరీలు జరిగే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న పోలీసులు

మిర్యాలగూడ టౌన్: దసరా పండుగకు చాలా మంది సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈక్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లలో చోరీలకు పాల్పడే అవకాశం ఉంది. ఊళ్ల ప్రయాణం సాగించే వారిని దృష్టిలో ఉంచుకుని పోలీసులు శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. దసరాకు ఇంటికి తాళం వేసి ఊళ్లకు వెళ్లే వారు ఇంట్లో చోరీ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. దొంగతనాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, తప్పనిసరిగా ఇంటి పక్క వారికి సమాచారం ఇవ్వాలని పేర్కొంటున్నారు. పోలీసులకు సమాచారం ఇస్తే రాత్రి వేళల్లో గస్తీని పెంచుతామని సూచిస్తున్నారు.



పోలీసు శాఖ సూచనలు

- ఇంట్లో నగదు, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లల్లో గానీ, తెలిసిన వారి వద్ద గాని దాచి వెళ్లడం మంచిది.
- కరెంటు ఆదా పేరుతో ఇంటిని చీకటిగా ఉంచొద్దు. గదిలోనూ, వరండాలోనూ రాత్రి వేళల్లో దీపాలు వెలిగేలా ఏర్పాట్లు చేసుకోవాలి.
- ఇంటి మెయిన్ డోర్‌కు వేసిన తాళం కనిపించకుండా చేసుకోవాలి. సాధ్యమైనంత మేరకు ముందు డోర్‌కు లోపలి నుంచి తాళం వేసుకొని వెనుక తలుపులకు తాళం వేయడం మంచిది.
- ప్రతి ఇంటికి సెక్యూరిటీ లాక్ అమర్చుకోవాలి.
- తిరిగి ఇంటికి వచ్చే వరకు ఇరుగు, పొరుగు వారికి ఫోన్ చేసి తమ ఇంటి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది.
- అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.

ఇంటి లొకేషన్ షేర్ చేయాలి



దసరా పండుగకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంటి లొకేషన్ మాకు షేర్ చేస్తే ఆయా ప్రాంతాల్లో రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేస్తాం. ఎక్కువగా తెల్లవారుజామున చోరీలకు పాల్పడుతుంటారు. కాలనీల్లో పెట్రోలింగ్ ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100 నంబరుకు ఫోన్ చేయాలి.

– వీరబాబు, సీఐ, మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ రూరల్ సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐల ఫోన్ నంబర్లు

మిర్యాలగూడ రూరల్ సీఐ	87126 70151
మిర్యాలగూడ రూరల్	87126 70189
వేములపల్లి	871267 0190
వాడపల్లి	87126 70191
మాడుగులపల్లి	87126 70192
అడవిదేవులపల్లి	87126 70193

కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రోత్సవాలు


చింతపల్లిలో దుర్గామాత అలంకరణలో అమ్మవారు


మాల్ వెంకటేశ్వరనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


నాగార్జునసాగర్: హిల్‌కాలనీలో అన్నదానం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ


మిర్యాలగూడ టౌన్: ముత్తిరెడ్డికుంటలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు